MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 160 | బుధవారం 7 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

## మోదీ ప్రస్థానం దేశానికి స్ఫూర్తి

### గుజరాత్ ముఖ్యమంత్రి నుంచి దేశ ప్రధానిగా విశిష్ట సేవలు

### ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందనలు

**అంకుశం ప్రతినిధి అమరావతిఅక్టోబర్ 7,**

ప్రభుత్వ నాయకత్వంలో నిరంతరంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, 2014 నుంచి భారత ప్రధానమంత్రిగా దేశానికి సారథ్యం వహిస్తున్న మోదీ ప్రస్థానం క్రమశిక్షణ, పట్టుదల, ప్రజాసేవ పట్ల అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. గుజరాత్‌లో ప్రజల విశ్వాసాన్ని చూరగొని, జాతీయ స్థాయిలో వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో విజయాన్ని సాధించడం ఆయన నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని చాటుతోందన్నారు. దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మోదీ గారి నాయకత్వం దేశానికి స్ఫూర్తిదాయకం. 25 ఏళ్ల ఈ ప్రస్థానం ప్రజాసేవకు అంకితమైన విశిష్ట అధ్యాయంఅని మంత్రి కొనియాడారు. రైతు సంక్షేమాన్ని దేశాభివృద్ధిలో కీలక భాగంగా భావిస్తున్న మోదీ, పీఎం కిసాన్ ద్వారా రైతులకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. జన్‌ధన్ ద్వారా బ్యాంకింగ్ సేవలను ప్రజలకు చేరువ చేయడం, ప్రత్యక్ష నగదు బదిలీలతో సంక్షేమ ప్రయోజనాలను లబ్ధిదారులకు అందించడం, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడం వంటి చర్యలు సామాన్యుల జీవితాల్లో మార్పుకు దోహదపడ్డాయని పేర్కొన్నారు. పేదలకు గృహాలు, తాగునీరు, ఆరోగ్య సేవలు అందించడంపై దృష్టి సారించడంతో పాటు మహిళల సాధికారత, యువతకు నైపుణ్యాలు, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి, స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం, శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతితో స్వావలంబన దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళు _న్నారని ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికలపై భారతదేశ



ప్రతిష్ఠను పెంచడంలో మోదీ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని మంత్రి అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే 'వికసిత్ భారత్' సంకల్పం భావితరాలకు మెరుగైన భవిష్యత్తును అందించే దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ తనవంతు భాగస్వామ్యాన్ని అందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రైతుల అభ్యున్నతి, ఉపాధి అవకాశాల విస్తరణ, సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మోదీ సంపూర్ణ ఆరోగ్యంతో మరెన్నో ఏళ్లు దేశానికి సేవలందించాలని ఆకాంక్షిస్తున్నాను. 25 ఏళ్ల నిరంతర నాయకత్వాన్ని పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా వారికి నా హృదయపూర్వక అభినందనలు అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# విజయవాడలో పండుగల సందడి..

### విజయవాడ ఉత్సవ్‌తో నగరానికి కొత్త శోభ

### దేశం నలుమూలల నుంచి వచ్చే అతిథులకు విజయవాడ ఆతిథ్యం అందిద్దాం: విజయవాడఎంపీ కేశినేని చిన్ని

**అంకుశం న్యూస్ విజయవాడ అక్టోబర్ 7**



విజయవాడ నగరం పండుగల వేదికగా మారనుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సరస్ మేళా, దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్--2.0 ఒకే సమయంలో జరగడం విజయవాడ ప్రజలకు ఎంతో ప్రత్యేకమైన సందర్భమని కేశినేని శివనాథ్ అన్నారు బుధవారం విజయవాడలోని ఆయన కార్యాలయం లో మీడియాతో మాట్లాడిన ఎంపీ చిన్ని.. సరస్ మేళా, దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. దేశ రాజధాని ఢిల్లీ తర్వాత విజయవాడలో సరస్ మేళా నిర్వహించడం గర్వకారణమని ఎంపీ అన్నారు. ఈ నెల 13 నుంచి 30వ తేదీ వరకు పున్నమి ఘాట్‌లోని సుమారు 18 ఎకరాల విస్తీర్ణంలో సరస్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 15వ తేదీన భారత రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని చెప్పారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులతో సుమారు 650 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని, దాదాపు 2,500 మంది ప్రతినిధులు సరస్ మేళాలో పాల్గొనన్నారని వివరించారు. స్టాళ్ల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పున్నమి ఘాట్‌లో ఒకవైపు సరస్ మేళా, మరోవైపు విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నగరానికి మరింత ప్రత్యేక ఆకర్షణ ఏర్పడుతుందని ఎంపీ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల సంప్రదాయ ఆహారాలను పరిచయం చేసే ఫుడ్ ఫెస్టివల్ కూడా సరస్ మేళాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని చెప్పారు."ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనకు సరస్ మేళా స్ఫూర్తినిస్తుంది. మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు ఇది చక్కటి వేదిక. ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలు, కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సరస్ మేళా సాగుతుంది" అని ఎంపీ చిన్ని అన్నారు. విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా లైవ్ కబడ్డీ, వాలీబాల్ పోటీలు కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా విజయవాడలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్--కర్ణాటక రంజీ మ్యాచ్‌కు అంతర్జాతీయ స్థాయి క్రికెటర్లు, ప్రముఖులు హాజరుకానుండటం నగరానికి మరో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు."సరస్ మేళా విజయవాడకు రావడం మనందరికీ గర్వకారణం. దసరా ఉత్సవాలు, సరస్ మేళా, విజయవాడ ఉత్సవ్‌ను ప్రజలంతా కలిసి విజయవంతం చేయాలి. దేశం నలుమూలల నుంచి వచ్చే అతిథులకు విజయవాడ ఆతిథ్యాన్ని చాటిచెప్పాలి. ప్రజలు, మీడియా, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతున్నాను" అని ఎంపీ కేశినేని చిన్ని విజ్ఞప్తి చేశారు.



### ఏపీలో కొత్త విమానాశ్రయాలు

## ఏర్పాటు చేయబోతున్నాం

కుప్పం, శ్రీకాకుళం విమానాశ్రయాలకు భూసేకరణ పూర్తయిందన్న రామ్మోహన్ నాయుడు

భోగాపురం ఎయిర్‌పోర్టుతో పారిశ్రామికంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని ధీమా

విశాఖ ఎకనామిక్ రీజియన్ త్వరలోనే వాస్తవరూపం దాల్చుతుందన్న కేంద్ర మంత్రి

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

### డీఏ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు

- తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ అదిరిపోయే గుడ్‌న్యూస్
- ప్రభుత్వ ఉద్యోగులకు అందించే కరవు భత్యం డీఏ పెంచుతూ అధికారిక ఉత్తర్వులు జారీ
- వివిధ పే స్కేళ్ల ఉద్యోగులకు జనవరి 2024, జూలై 2024లకు సంబంధించిన డీఏ పెంపును ప్రభుత్వం ఖరారు
- పెంచిన డీఏను అక్టోబర్ 2026 జీతంతో కలిపి నవంబర్ 1వ తేదీన చెల్లించనున్నారు.






**హైదరాబాద్**

ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ అదిరిపోయే శుభవార్త చెప్పింది. రెండు పెండింగ్ డీఏలకు సంబంధించిన బకాయిలను చెల్లించడంతో పాటు సాధారణ డీఏను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. సాధారణ డీఏను జనవరి 2024 నుంచి 33.67 శాతం నుంచి 37.31 శాతానికి పెంచారు.అలాగే జూలై 2024 నుంచి ఈ డీఏను 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇక 2020 పే స్కేల్‌లోని ఉద్యోగులకు డీఏను 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచారు. 2015 పే స్కేల్‌లోని ఉద్యోగులకు డీఏను 73.344 శాతం నుంచి 78.06 శాతానికి పెంచగా, జూలై 2024 నుంచి 78.06 శాతం నుంచి 81.728 శాతానికి పెంచారు. అలాగే యూజీసీ, - మిగతా3లో

### ఎలాంటి కోతలు లేకుండా

## నిరంతరాయంగా విద్యుత్ సరఫరా



- యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్..
- రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!
- బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ
- గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి
- జెన్‌కో, ట్రాన్స్‌కోల ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన డిప్యూటీ సీఎం

**హైదరాబాద్**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, - మిగతా3లో



## ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తా

- త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం..
- బండి సంజయ్ నోట ఆసక్తికర మాటలు!
- బీజేపీ తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న కేంద్ర మంత్రి
- పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని వెల్లడి
- కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి డ్రామాలని విమర్శ

## సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో మంటలు.. తప్పిన ముప్పు

- సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో స్వల్ప అగ్నిప్రమాదం
- యాదాద్రి జిల్లా బీబీనగర్ సమీపంలో ఘటన
- బ్రేక్ లైనర్, చక్రం రాపిడితో చెలరేగిన మంటలు
- ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడి



# ఎలక్షన్ ఏదైనా... జనసేనకు 100% స్ట్రైక్ రేట్ లక్ష్యం..!!






**అనంతపురం:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అనంతపురంలోని బల్ల మినీ ఫంక్షన్ హాల్‌లో జనసేన పార్టీ దళిత నేతల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల పరిధి నుంచి పలువురు జనసేన దళిత నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరై స్థానిక రాజకీయ పరిస్థితులు, ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీల అభ్యర్థుల విజయానికి సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో తీర్మానించినట్లు నాయకులు తెలిపారు. రాజకీయ పదవులతో పాటు రాజ్యాంగబద్ధమైన పదవుల్లోనూ దళితులకు అవకాశాలు కల్పించడంలో జనసేన పార్టీ ప్రాధాన్యత ఇస్తోందని వారు పేర్కొన్నారు.వైకాపా పాలనలో చోటుచేసుకున్న దుర్మార్గపు చర్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నేతృత్వంలో దళితులకు జనసేన పార్టీ ఇస్తున్న ప్రాధాన్యత పట్ల సమావేశానికి హాజరైన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత నేత, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి గోరంట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 54 ఏళ్ల మాదిగల భూమికి ఎసరు..

**యాడికి తహసీల్దార్ తీరుపై ఎమ్మార్పీఎస్ మండిపాటు**

**తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధిత కుటుంబంతో నిరసన దీక్ష**



**తాడిపత్రి/యాడికి :** యాడికి మండలం వేములపాడు గ్రామానికి చెందిన బుజ్జిగాళ్ల సుంకన్న అనే మాదిగ రైతుకు 1974లో ప్రభుత్వం డి-పట్టా కింద భూమి మంజూరు చేసి పట్టాదారు పాసుపుస్తకం అందజేసింది. 54 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న ఆ భూమిని ఆర్వైచ్ లో తన సామాజిక వర్గం పేరు ఉందనే సాకుతో యాడికి తహసీల్దార్ తన సామాజిక వర్గానికి దారాదత్తం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, జిల్లా ఇంచార్జి చిన్న సుబ్బారావు సూచనతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం యాడికి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఎర్రటి ఎండలో బాధిత కుటుంబంతో కలిసి దీక్ష శిబిరం ఏర్పాటు చేసి తహసీల్దార్ వైఖరి నశించాలని నినాదాలు చేశారు. రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేసే వరకు దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన మాదిగల భూములను లాక్కునే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని, అవసరమైతే జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గ సమన్వయకర్త దేవరాజు, యాడికి మండల బాధ్యులు ఎంపీ పుల్లయ్య, మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకులు నరసింహులు, సూర్యుడు, రామాంజనేయులు, చిన్న రాముడు, లక్ష్మీనారాయణ, రామకృష్ణ మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కరువు పరిహారం పెంచాలని రైతు సంఘం డిమాండ్.





**పావగడ. పావగగడ:** తుమకూరు జిల్లాలో 147 ఏళ్లలో ఎన్నడూ లేని తీవ్ర కరువు నెలకొందని, ప్రతి రైతు కుటుంబానికి రూ.25 వేల నుంచి 30 వేల వరకు తక్షణ పరిహారం ఇవ్వాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. పావగడ తాలూకా కార్యాలయం ఎదుట మంగళవారం రోడ్డు దిగ్బంధం నిర్వహించిన రైతులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పూజారప్ప ఆధ్వర్యంలో తహశీల్దార్ వై.రవికి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని 10 తాలూకాల్లో వర్షాభావంతో చెరువులు అడుగంటాయి. వెయ్యి అడుగుల బోర్లలోనూ నీరు పడటం లేదు. అడక, కొబ్బరి, తమలపాకు తోటలు ఎండిపోయాయి. పశువులకు మేత, నీరు కరువైంది. కూలీలకు పనులు లేక వలసలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. విబిజి రామ్ జి కింద ప్రతి పంచాయతీలో పనులు కల్పించి వారంవారీ కూలీ చెల్లించాలి. ప్రతి హోబళిలో మేత బ్యాంకు, గోశాలలు ఏర్పాటు చేయాలని ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు విడుదల చేసి రూ.2500కు పెంచాలి. ఫారం 50, 53, 57 దరఖాస్తుదారులకు బగర్ హుకుం కింద భూములు మంజూరు చేయాలని పూజరప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు శివ, నాయకులు గోపాల్, దుర్గప్ప, రాజన్న, ఈరన్న, నరసింహప్ప, ఫకీరప్ప, హనుమంతరాయ, మార్జన్, శ్రీనివాస్, చిత్తన్న, గంగప్ప పాల్గొన్నారు.

## తాగునీటి పథకం ఎన్ ఎస్ ఆర్ డబ్ల్యు డి ఎస్ పై సమీక్ష.

**......ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి చర్చలు.**




**మడకశిర :** నియోజకవర్గ ప్రజలకు నిరంతరం పరిశుభ్రమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా చేపట్టిన ఎన్ ఎస్ ఆర్ డి డబ్ల్యూ ఎస్ పథకం పనితీరుపై బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర బాలల హక్కు పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ, పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. పంపులు, పైప్‌లైన్ల పనితీరును మెరుగుపరచి తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి, ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మనో నాయక్ గ్రామీణ నీటి సరఫరా విభాగం సిబ్బంది, ఇతర శాఖల అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నిక ఏదైనా... జనసేనకు 100% స్ట్రైక్ రేట్ తెద్దాం.

**....అనంతలో... దళిత జన సైనికులు ఆత్మీయ కలయిక.**

**పాల్గొన్న.. ఉమ్మడి జిల్లా కార్యదర్శి గోరంట్ల సురేష్.**



**గోరంట్ల :** ఉమ్మడి అనంతపూర్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో దళిత నాయకుల ఆత్మీయ సమావేశం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి అండగా ఎంతోమందికి పల్లకీలు మోసం ఎంతోమందికి ఊడిగం చేసాం కానీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ ని సీఎం చేయాలి అలాగే స్థానిక సంస్థల్లో 100% స్ట్రైక్ రేట్ గెలవాలి అంటే దళితుల సమైక్యత అవసరం ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో ఉన్న దళిత నాయకులంతా సమావేశమై జనసేన పార్టీకి దళితులు అండగా ఉండాలని జనసేన పార్టీ దళిత నాయకులు నిర్ణయించడం జరిగింది. త్వరలోనే దళిత నాయకులంద కలిసి ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో మరొక పెద్ద ఎత్తున మీటింగ్ ఏర్పాటు చేసి పవన్ కళ్యాణ్ కి అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లి పవన్ కళ్యాణ్ కి అండగా ఉందాం మేము పవన్ కళ్యాణ్ వెంటే అని అందరిని ఒకే తాటిపైకి తెచ్చే విధంగా నాయకులు కసరత్తు ఇట్లు ఉమ్మడి అనంతపూర్ జిల్లా నాయకులు

## అక్టోబర్ 8న కలెక్టరేట్లో.....

## ఎస్సీ ఎస్టీలకు నేడే స్పెషల్ గ్రీవెన్స్ డే

**ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్**

**గోరంట్ల :** ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 8 న పుట్టపర్తిలో సత్యసాయి జిల్లా కలెక్టర్ సమక్షంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించుచున్నట్లు జిల్లా ఎస్టి ఎస్సి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్ బుధవారం తెలిపారు జిల్లాలో ని అన్ని మండలాలకు చెందిన ఎస్సీ ఎస్టీ భూముల సమస్యల సంక్షేమ పథకాలు సేవలు తదితర అంశాలపై తమ ఫిర్యాదులను అధికారులకు అందజేయవచ్చు అని తెలిపారు. ఈ అవకాశాన్ని దళిత గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## వీఆర్ఏల దీక్షకు ఆర్సిపి మద్దతు

**వీఆర్ఏల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి**

**ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా**




ఓబులదేవరచెరువు : సమస్యల సాధనకై రిలే దీక్షలు చేపట్టిన వీఆర్ఏలకు ఆర్సిపి నాయకులు మద్దతు తెలిపారు.స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట వీఆర్ఏలుగా పనిచేస్తున్న స్థానిక సిబ్బంది గత రెండు రోజులుగా వారి డిమాండ్ల పరిష్కారం కోసం రిలే దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే.వీరికి బుధవారం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా, ఇతర నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు... గ్రామస్థాయిలో రెవెన్యూ సహాయకులుగా పనిచేస్తున్న వీఆర్ఏలను రెగ్యులర్ చేసి పేస్కేలు అమలు చేసేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరాలుగా వీఆర్ఏలుగా కొనసాగుతున్న ప్రభుత్వం విరిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. చాలీచాలని జీతాలతో వారి బతుకులు ఆగమ్య గోచరంగా మారయాన్నారు.ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడి వీఆర్ఏల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు రంగప్ప, రామప్ప,చిన్న కొండప్ప, అల్లాబకాష్,గంగరాజు తోపాటు పలువురు ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## కాపు భవన నిర్మాణానికి చర్యలు చేపడతాం: హరీష్ బాబు

**2019 సం' కాపు భవన నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట సూర్యనారాయణ స్థలాన్ని కేటాయించారు.. బలిజ సంఘం సభ్యులు**



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 7 :** ధర్మవరం పట్టణంలోని కాపు భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు. బుధవారం పట్టణంలోని పోతుకుంట రోడ్డులో డీఎస్పీ గెస్ట్‌హౌస్ సమీపంలో కాపు భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. 2019లో అప్పటి ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కాపు భవన నిర్మాణం కోసం సర్వే నెంబర్ 396/6, 35 సెంటు 396/7, 34 సెంటు మొత్తం 69 సెంట్లు స్థలాన్ని కేటాయించారు. అప్పటిలో కాపు భవన నిర్మాణానికి సంబంధించి రూ.2.20 లక్షల డీడీ కూడా తీశారు. అయితే వివిధ కారణాలతో భవన నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కాపు భవన నిర్మాణానికి సంబంధించిన సమస్యను ధర్మవరం శ్రీకృష్ణదేవరాయల బలిజ సంక్షేమ సంఘం సభ్యులు మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి, సమస్యను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని హరీష్ బాబును ఆదేశించినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో హరీష్ బాబు స్థలాన్ని పరిశీలించి, కాపు భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని సంఘం నాయకులు, సభ్యులకు హామీ ఇచ్చారు. కాపు భవనం నిర్మాణం పూర్తయితే కాపు, బలిజ సామాజిక వర్గాల ప్రజలకు వివిధ కార్యక్రమాల నిర్వహణకు, సామాజిక అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుందని బీజేపీ నేత హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా సమస్యపై స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్ బాబుకు శ్రీకృష్ణదేవరాయల బలిజ సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం యూనిట్ స్థాయి సమావేశం



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 7** రాష్ట్ర తెలుగుదేశ పార్టీ ఆదేశాల మేరకు మరియు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ గారి ఆదేశాలు మేరకు 21వ వార్డు 22వ వార్డు గాంధీనగర్ లో యూనిట్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది, ముఖ్యంగా ఈ రెండు వార్డు లో సంబంధించి ప్రధాన సమస్యలైనా, వీధిలైట్లు, మరియు మట్టి రోడ్ లు ఉన్నాయి సీసీ రోడ్లు, కావాలి డ్రైనేజీలు, చెత్తకు సంబందించిన ఆటో లు కావాలి వార్డు ప్రజలకు సంబంధించిన విషయాలు, చర్చించడం జరిగింది మరి ముఖ్యంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో గెలిపే లక్ష్యముగా మనమందరం కలసి కట్టుగా పనిచేసి గెలిపించుకోవాలి అని తీర్మానం చర్చించడం జరిగినది ఈ కార్యక్రమం లో పాల్గొన్న 21వ వార్డు టీడీపీ ఇంచార్జ్ కత్తుల బాబ్జి వార్డు అధ్యక్షరాలు కత్తుల సునీత,యూనిట్ కో కన్వీనర్,బూత్ కన్వీనర్లు, సెక్షన్ ఇంచార్జ్ లు స్టోర్ డీలర్ల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో మంటలు.. తప్పిన ముప్పు

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సమీపంలో బుధవారం ఉదయం సిర్పూర్-కాగజ్‌నగర్ వెళుతున్న రైలులో స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే, రైల్వే సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే, రైలు బీబీనగర్ స్టేషన్ సమీపానికి చేరుకుంటున్న క్రమంలో, ఒక బోగీ చక్రానికి బ్రేక్ లైనర్‌లు పట్టేయడంతో ఏర్పడిన రాపిడి వల్ల పొగలు, మంటలు చెలరేగాయి. దీనిని వెంటనే గమనించిన కో-పైలట్, లోకో పైలట్‌ను అప్రమత్తంచేయడంతో రైలును బీబీనగర్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది, అగ్నిమాపక దళం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులెవరికీ ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. అనంతరం సాంకేతిక సిబ్బంది అవసరమైన మరమ్మతులు పూర్తి చేయడంతో రైలు తిరిగి సిర్పూర్-కాగజ్‌నగర్‌కు బయలుదేరింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఇలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని, కానీ ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని భట్టి గుర్తుచేశారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, మిగిలింది దిగుమతి చేసుకుంటామని ఒప్పందాలు చేసుకున్నా, బీఆర్ఎస్ హయాంలో వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. బొగ్గు అనుసంధానం లేకుండానే ప్లాంట్‌ను నిర్మించారా లేదా అనే దానిపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.
తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేసి మూడు యూనిట్లను ప్రారంభించిందని భట్టి వివరించారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలను ప్రైవేటీకరిస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు విద్యుత్ అంశంపై రాద్ధాంతం చేస్తున్నాయని, తమ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

## పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తండ్రి సత్యం

గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 07:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం కె. గంగవరం మండలంలో 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం బుధవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని బాలంత్రం, గుడిగల్లభాగ, శివల, దంగేరు, పేకేరు, తాళ్లపోడు (భీమ్ నగర్), మసకపల్లి, బ్రహ్మపురి, సుందరపల్లి, ఉడుముడి, కుందూరు గ్రామాల్లో మొత్తం రూ.1.37 కోట్ల వ్యయంతో చేపడుతున్న రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, పారిశుధ్య వ్యవస్థ బలోపేతం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాల్లో ప్రస్తుతం అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా పారదర్శకంగా పనులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం కొనసాగుతోందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని వాసంశెట్టి సత్యం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్ డి ఈ శ్రీనివాస్, ఏ ఈ ఏసురత్నం, కే గంగవరం మండల టిడిపి అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, చిర్రా సురేష్, రావిపాటి గణేష్ చౌదరి, డిసి సుబ్రహ్మణ్యం, బలుసు శివప్రసాద్,జగతా రమణ, మేడిశెట్టి బాబి, మురార్జీ కూటమి పార్టీ ముఖ్య నాయకులు, డిసి లు, అధికారులు, ఆయా గ్రామ పెద్దలు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముప్పిడి తిలక్ దంపతుల షష్టిపూర్తి కి హాజరైన మాజీఎమ్మెల్యే దంపతులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 07:** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం రంగాపురం గ్రామంలో ముప్పిడి తిలక్ శ్రీమతి సుందరి దంపతులు జరుపుకుంటున్న షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు. ఈ కార్యక్రమంలో ముప్పిడి వరప్రసాద్, రాజు డాక్టర్, కెల్లా ఆచార్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 07 :** ఉరవకొండ పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. బుధవారం బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసి, విద్యార్థులతో నేరుగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థుల క్షేమ సమాచారాలను, వారి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకుని జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుని తనిఖీ చేసి, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జ్ఞాన ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెత్తను చెత్త నుండి సంపదపై క్షేత్రస్థాయి శిక్షణ ఇస్తున్న అధికారులు



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 07:** పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు పెదపూడి మండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు, హరిత రాయబారులకు నాణ్యమైన వర్మీ కంపోస్టు తయారీ విధానంపై ఒకరోజు క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమాన్ని రామేశ్వరం గ్రామపంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ డివిజనల్ పంచాయతీ అధికారి టి అన్నామణి హాజరు కాగా పెదపూడి ఎంపీడీఓ కె. నరేంద్రరెడ్డి, ఉప ఎంపీడీఓ ఎం.ఎస్.ఎన్. రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ముందుగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి తడి చెత్త సేకరణ ప్రక్రియను హరిత రాయబారుల ద్వారా ప్రత్యక్షంగా పరిశీలించారు. సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద నాడెప్ తొట్టెలకు తరలించే విధానాన్ని, వర్మీ కంపోస్టు తయారీ ప్రక్రియను అధికారులు వివరించారు. ఇదే తరహాలో మిగిలిన గ్రామాల్లో కూడా ప్రతిరోజూ తడి చెత్త సేకరించి, దానిని సంపదగా మార్చాలని, రామేశ్వరం తరహాలో అన్ని గ్రామాల్లో నాణ్యమైన వర్మీ కంపోస్టు తయారీ సాధించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణగ్రామ ఉద్యోగులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కరవు సీమలో ఉద్యాన విప్లవం: రాయలసీమ ఇక గ్లోబల్ హార్టికల్చర్ హబ్ -ఎమ్మెల్యే పరిటాల సునీత





**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 7** కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాను ఉద్యానవన హబ్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం విప్లవాత్మక అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మండలంలోని గంగలకుంట గ్రామం వద్ద ఉన్న చీని తోటను ఉద్యాన అధికారి దివ్య, ఏఓ కృష్ణచైతన్యలతో కలిసి చీనీ తోటలను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయలసీమ వ్యాప్తంగా రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడులతో ఉద్యాన రంగాన్ని ప్రక్షాళన చేస్తున్నట్లు ప్రకటించారు. సాగునీటికి రూ. 20,884 కోట్లు, ఉద్యాన అభివృద్ధికి రూ. 15,000 కోట్లు కేటాయించి రైతుల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2030 నాటికి సాగును 14.41 లక్షల హెక్టార్లకు పెంచి, ఇక్కడి పంటలను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల అభివృద్ధికి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశామన్నారు. ఈ సందర్భంగా నకిలీ విత్తనాలు, అనుమతి లేని నర్సరీలపై కఠిన చర్యలు ఉంటాయని, ఆధారాలతో ఫిర్యాదు చేస్తే వెంటనే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. నాణ్యమైన సాగు కోసం రైతులు తప్పనిసరిగా కొనుగోలు రశీదులు తీసుకోవాలని, మార్కెట్ ధరలు పడిపోకుండా ఉద్యాన శాఖ సూచించిన పంట మార్పిడి పద్ధతులు పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి దివ్య, వీహెచ్ఎలు సోనీ, భార్గవ, ఉపేంద్ర, ఎంపీఈఓ రాజు, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## రైతన్నలకు రబీ శనగ విత్తనాలపై 35 శాతం రాయితీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం...




**అంకుశ న్యూస్,శింగనమల, అక్టోబర్:7** యల్లనూరు మండలం జంగంపల్లి గ్రామంలో రైతులకు శనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.రబీ 2026-27 సీజన్‌లో శనగ సాగు చేసే రైతులకు కూటమి ప్రభుత్వం 35 శాతం రాయితీతో నాణ్యమైన శనగ విత్తనాలను అందిస్తోందని శింగనమల ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు.శింగనమల నియోజకవర్గానికి మొత్తం 9,080 క్వింటాళ్ల శనగ విత్తనాలు కేటాయించడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. పుట్లూరు మండలానికి 5,800 క్వింటాళు ,, యల్లనూరుకు 3,000 క్వింటాళ్లు, బుక్కరాయసముద్రానికి 200 క్వింటాళ్లు, శింగనమలకు 50 క్వింటాళ్లు, గార్లదిన్నెకు 30 క్వింటాళ్లు కేటాయించినట్లు తెలిపారు."రైతన్నలపై పెట్టుబడి భారం తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. శనగ విత్తనాల అసలు ధర క్వింటాల్‌కు రూ.9,000 కాగా, ప్రభుత్వం రూ.3,150 రాయితీ అందిస్తోంది. దీంతో రైతులు కేవలం రూ.5,850కే ఒక క్వింటాల్ విత్తనాలను పొందవచ్చు" అని ఎమ్మెల్యే తెలిపారు. "ఒక ఎకరానికి 40 కిలోల చొప్పున, గరిష్టంగా 5 ఎకరాలకు 200 కిలోల వరకు అర్హత కలిగిన రైతులకు రాయితీపై శనగ విత్తనాలు అందించడం జరుగుతుంది. జెజి-11 (దేశీ) మరియు ఇతర రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయి" అని పేర్కొన్నారు."డి-కృషి యాప్ ద్వారా ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ విధానంలో విత్తనాల పంపిణీ జరుగుతుంది. రైతులు ఎవరూ దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతన్నలందరూ సద్వినియోగం చేసుకోవాలి" అని ఎమ్మెల్యే సూచించారు."శింగనమల నియోజకవర్గ రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ శనగ విత్తనాల కేటాయింపులో సహకరించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని" ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు. సీఎం.చంద్రబాబు నాయకత్వంలో రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. రైతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందనీ ల. శింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ స్పష్టం చేశారు.

## దేవాలయం ముఖద్వారం ప్రతిమ ఏర్పాటు

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 7** ధర్మవరం తేరు పక్క సందులో పేట బసవన్న కట్ట వీధి యందు వెలసిన అతి పురాతనమైన దేవాలయం ముఖ ద్వారమునకు శ్రీ ఉమామహేశ్వరుల కుటుంబ ప్రతిమను ఇత్తలితో చేపించడం జరిగినది. ఈ ప్రతిమను చేపించిన వారు శ్రీ శ్రీనివాస జ్యువెలర్స్ షాప్ వారు. ధర్మవరం ఈ ఉమామహేశ్వరుల కుటుంబ ప్రతిమ విలువ 120000 వేల రూపాయలు శ్రీ శ్రీనివాస జూనియర్ షాపు వారు శ్రీ త్రిలింగేశ్వర దేవాలయమునకు విరాళంగా ఇవ్వడం జరిగినది... మరియు శ్రీ త్రిలింగేశ్వర దేవాలయ ముఖద్వారం అంచులకు జ్యోతిర్లింగాల ప్రతిమలను ఇత్తలితో చేపించడం జరిగినది. ఈ ప్రతిమలను చేపించిన వారు శ్రీ జి. రామ సుబ్బయ్య గారు వారి కుటుంబ సభ్యులు ధర్మవరం. ఈ జ్యోతిర్లింగాల ప్రతిమలకు శ్రీ జి. రామసుబ్బయ్య గారు 60 వేల రూపాయలు విరాళంగా దేవస్థానమునకు ఇవ్వడం జరిగినది. వీరికి వీరి కుటుంబ సభ్యులకి శ్రీ త్రిలింగేశ్వర స్వామి వారి కటాక్షము ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ఇట్లు శ్రీ త్రిలింగేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ తేరు బజార్ పేట బసవన్న కట్ట వీధి ధర్మవరం ఓం నమశ్శివాయ

## డి.హీరేహాల్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విస్తృత పర్యటన..

మండలంలో అంగన్ వాడి కేంద్రాన్ని, డీఆర్డీఏ వెలుగు కార్యాలయాన్ని, విలేజ్ హెల్త్ క్లినిక్ ను, మదేనహళ్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

డ్రాప్ అవుట్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదు..

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..





**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 07 :** డి.హీరేహాల్ మండలంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విస్తృతంగా పర్యటించారు. బుధవారం డి.హీరేహాల్ మండల కేంద్రంలోని కోట వీధిలో ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న మెనూ వివరాలను, భోజన వసతులను జిల్లా కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం డి.హీరేహాల్ మండల కేంద్రంలోని డీఆర్డీఏ వెలుగు కార్యాలయాన్ని తనిఖీ చేసి స్వచ్ఛ భారత్ మిషన్ కింద చేపడుతున్న శానిటరీ కాంప్లెక్స్/మరుగుదొడ్ల నిర్మాణ పనులను, వాటి పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శానిటరీ కాంప్లెక్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ?ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల (రాఎ+) పనితీరు, సంఘాల రికవరీ, ఆర్థిక పురోగతి తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలు బాగా పనిచేస్తున్నాయా లేదా, ఓవర్ డ్యూ ఏమైనా ఉందా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం డి.హీరేహాల్ లోని విలేజ్ హెల్త్ క్లినిక్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, వైద్యసేవలు నాణ్యతగా అందించాలని సూచించారు. ?ఆ తర్వాత మండలంలోని మదేనహళ్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, డ్రాప్ అవుట్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదని, నాణ్యమైన విద్య బోధన చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు శ్రద్ధ వహించి విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ దాస నాయక్, ఏపీఎం రామకృష్ణ, సీసీలు, యానిమేటర్లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోడూరు గ్రామంలో రీసర్వే (6వ విడత) గ్రౌండ్ ట్రూథింగ్ పరిశీలించిన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**అంకుశం న్యూస్ హిందూపురం,అక్టోబర్,07:** చిలమత్తూరు మండలం, కోడూరు గ్రామంలో జరుగుతున్న రీసర్వే 6వ విడత గ్రౌండ్ ట్రూథింగ్ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... రీసర్వే ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు లేకుండా, అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు వారి భూమికి సంబంధించిన సరిహద్దులపై ఎటువంటి అభ్యంతరాలు లేదా వివాదాలు ఉంటే, వాటిని క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వేగంగా పరిష్కరించాలని సూచించారు. భూముల సర్వే పారదర్శకంగా జరగాలని, ప్రతీ రైతుకు సర్వే వివరాలు సరిగ్గా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ×ూా శామ్యూల్ బాబు,ణ×ూా నరేంద్ర, మండల సర్వేయర్ కోదండపాణి, మరియు గ్రామ సచివాలయ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైభవంగా పవిత్ర సమర్పణ



**అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 7** అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, అర్చన నిర్వహించారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు జరిగాయి.ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా చేపట్టారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. ఆ తరువాత ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వరకు ఆలయంలోని మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించనున్నారు. సాయంత్రం 6.45 నుండి రాత్రి 9 గంటల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఆలయ అర్చకులు సూర్యకుమార్ ఆచార్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం





గంగులకుంటలో రూ.1.20కోట్లతో సీసీ రోడ్డుకు భూమి పూజ

-ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 7** నియోజకవర్గం రాప్తాడు మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పల్లె పండుగ--3.0 కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారి నుండి గంగులకుంట గ్రామం వరకు రూ. 1 కోటి 20 లక్షల వి.బి.జి.రామ్.జి నిధులతో నిర్మించనున్న సి.సి. రోడ్డు నిర్మాణానికి ఎంపీడీఓ బి.విజయలక్ష్మి, పీఆర్ డీఈ లక్ష్మీనారాయణ, జేఈ కిషోర్, మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, గంగలకుంట రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వేపకుంట సుధాకర్ వైస్ చైర్మన్ కిష్ట తదితరులతో కలిసి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గంగులకుంట గ్రామం టీడీపీకి కంచుకోట అని ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిధులు తీసుకొచ్చామన్నారు. ఒక్క రాప్తాడు మండలానికి 'పల్లె పండుగ' కింద రూ. 5.46 కోట్లతో పనులు మంజూరుకాగా. పండమేరు బ్రిడ్జి రూ.4.90 కోట్లతో, ప్రసన్నాయపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రూ.2 కోట్లతో పనులు జరుగుతున్నాయని, మరో రూ. 4 కోట్లు కావాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అలాగే పార్కు కోసం రూ. 1.65 కోట్లు, పండమేరు వెంకటరమణస్వామి ఆలయ అభివృద్ధికి రూ. 2.68 కోట్లు కేటాయించామన్నారు. ఈ ఏడాది నీటి సమస్య ఉన్న కారణంగా గంగలకుంట చెరువుకు నీరు ఇవ్వలేకపోయా మని.. వచ్చే ఏడాది గొందిరెడ్డిపల్లి నుండి చెరువుకు సాగునీరు కచ్చితంగా అందిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై వైసీపీ నానాయకులు ఇష్టం వచ్చినట్లు విమర్శిస్తున్నారని వాటిని పట్టించుకోవద్దన్నారు. గత ఐదేళ్లలో వాళ్లు జానెడు రోడ్డు కూడా వేయలేదన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు సాగునీరు, తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. ఇళ్లు, ఇంటి పట్టాలు లేని వారు అర్జీలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గోపాల్, సాకే నారాయణ స్వామి, గజ్జల నారాయణస్వామి, బోయ వెంకటరాముడు, బీరన్న, మాజీ సర్పంచ్ సాకే తిరుపాల్, డీలర్ గంగాధర్, రాజలింగం, గేట్ సత్తి , ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప సభలో పాల్గొన్న ఎంపి దగ్గుబాటి,ఎమ్మెల్యేలు నల్లమిల్లి,ఆదిరెడ్డి






**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 07:** రాజమహేంద్రవరం చెరుకూరి గార్డెన్స్ లో ప్రధాని నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజా సేవా ద్వారా దేశ సేవ "వికసిత్ భారత్ సంకల్ప సభ" లో రాజమహేంద్రవరం ఎంపీ,భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, రాజమహేంద్రవరం సిటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్,తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర గార్లతో కలిసి పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి 25 సంవత్సరాలు పూర్తైన నేపథ్యంలో ఈరోజు ఇక్కడ నిర్వహిస్తున్న కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర వేదిక పైనఉన్న ముఖ్య అతిథి మనందరి అభిమాన పార్లమెంట్ సభ్యురాలు, భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శ్రీమతి దగ్గుబాటి పురందరేశ్వరికి,రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కి, అదేవిధంగా ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన మిత్రులు సురేంద్ర మోహన్ కి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మల దత్తు కి, రేలంగి శ్రీదేవి కి, నర్సిపల్లి హారిక కి, కొరగంటి సతీష్ కి, వేదిక పైన ఉన్న నాయకులకు,వేదిక ముందున్న నాయకులకు ముఖ్యంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన యువత అందరికీ మీడియా మిత్రులకు అందరికీ హృదయపూర్వకంగా నమస్కారాలు తెలియజేసుకుంటూ.. ఇప్పుడే నేను చదివాను రామకృష్ణ మిషన్ కి సంబంధించిన ఒక స్వామీజీ వారి గురించి ఒక వ్యాసం రాశారు.వారిలో ఉన్న ఆధ్యాత్మిక సాధన నిరంతర పట్టుదల మాత్రమే వారిని ఈ విధంగా వారి ప్రయాణంలో వారికి మైళ్ళరాళ్లుగా మిగిలాయి అనేది కూడా వారికి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఇవాళ విదేశీ శక్తులు మన దేశంలో చొరబాట్లు గ్రహించి ఇక్కడ ఏ విధంగా అయినా ఈ భారతదేశాన్ని బలహీనపరచాలి ఈ భారతదేశాన్ని ఆర్థికంగా గాని, రక్షణ రంగంలో గాని, దౌత్య రంగంలో గాని, అగ్రగామి దేశంగా తీర్చుతున్న నరేంద్ర మోడీని బలహీన పరచాలి తద్వారా భారతదేశాన్ని బలహీన పరచాలి అనే ప్రయత్నం చేస్తున్న శక్తుల పట్ల మనందరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. అంతే కాకుండా వికసిత్ భారత్- 2047 అంటే ఒక అభివృద్ధి సంక్షేమమే కాదు ఆరోగ్య రంగాన్ని, వాతావరణాన్ని అన్నిశీటిని ముఖ్యంగా భారతదేశాన్ని విశ్వ గురు స్థానానికి తీసుకెళ్ళాలని నరేంద్ర మోడీ చేస్తున్న ప్రయత్నాలకి మీ అందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మీ అందరికీ సవినయంగా తెలియజేసుకుంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియచేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాడుచిన్నారి ఆపరేషన్ విషయంలో మంత్రి చూపిన చొరవ నేడు పేదకుటుంలో వెలుగు నింపింది

గండం గడిచింది.. చిన్నారి ప్రాణం నిలిచింది

ఫలించిన మంత్రి సుభాష్ మానవతా దృక్పథం

నాలుగు నెలల చిన్నారికి విజయవంతంగా గుండె ఆపరేషన్

ఆపదలో అండగా నిలిచిన మంత్రి.. ఆనందంలో పేద తల్లిదండ్రులు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 07:** పుట్టుకతోనే గుండెలో పెద్ద రంధ్రం.. నాలుగు నెలల పసిపాప.. ప్రాణాపాయ పరిస్థితి.. ఆపరేషన్ చేయించేందుకు ఆర్థిక స్థోమత లేని నిరుపేద తల్లిదండ్రులు.. ఇలాంటి హృదయవిదారక పరిస్థితిలో మానవత్వంతో స్పందించిన మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవ ఫలించింది. చిన్నారి రియాన్సీ గ్రేస్‌కు విజయవాడ వైద్యులు విజయవంతంగా గుండె ఆపరేషన్ నిర్వహించి ప్రాణాపాయం నుంచి బయటపడేశారు.

రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామం శివారు చింతగుంట చెరువుకు చెందిన మేడిశెట్టి జీవన్ కుమార్, చంద్రికల కుమార్తె రియాన్సీ గ్రేస్ పుట్టుకతోనే గుండెలో పెద్ద రంధ్రంతో జన్మించింది. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు అత్యవసరంగా గుండె ఆపరేషన్ చేయాలని సూచించారు.

అయితే నిరుపేద కుటుంబం కావడంతో ఖరీదైన వైద్యాన్ని చేయించుకునే పరిస్థితి లేక తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తమ చిన్నారి ప్రాణాలను కాపాడాలని ఆశతో మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను ఆశ్రయించారు.

చిన్నారి పరిస్థితిని తెలుసుకున్న మంత్రి సుభాష్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించారు. వైద్యులతో మాట్లాడి ఆపరేషన్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఉాజ మంజూరయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఆపరేషన్‌కు అవసరమైన అదనపు ఖర్చులను కూడా భరించి చిన్నారికి మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

మంత్రి చొరవతో వైద్యులు చిన్నారి రియాన్సీ గ్రేస్‌కు విజయవంతంగా గుండె ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం చిన్నారి కోలుకుంటుండటంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తమ కుమార్తెను కాపాడుకోవాలనే ఆందోళనతో రోజులు గడిపిన తల్లిదండ్రులకు ఆపరేషన్ విజయవంతం కావడంతో ఊరట లభించింది. తమ కష్టాన్ని అర్థం చేసుకుని, తమ బిడ్డ ప్రాణాలను కాపాడేందుకు అండగా నిలిచిన మంత్రి సుభాష్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఒక చిన్నారి ప్రాణాన్ని కాపాడేందుకు మంత్రి చూపిన మానవత్వం పట్ల నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పదవిలో ఉండటం మాత్రమే కాకుండా, ఆపదలో ఉన్న పేదలకు అండగా నిలిచి వారి కన్నీళ్లను తుడవడమే నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒక చిన్నారి ప్రాణం నిలబడటమే నాకు నిజమైన ఆనందం. చిన్నారి ఆరోగ్యం మెరుగుపడటం పట్ల మంత్రి వాసంశెట్టి సుభాష్ సంతోషం వ్యక్తం చేశారు. పేదరికం కారణంగా ఏ కుటుంబం కూడా వైద్యం అందక తమ చిన్నారిని కోల్పోయే పరిస్థితి రాకూడదని, ఆపదలో ఉన్నవారికి తన వంతు సహాయం ఎప్పుడూ అందిస్తానని తెలిపారు.

గండం గడిచింది.. ఆపద తొలగింది.. చిన్నారి ప్రాణం దక్కింది. నాలుగు నెలల పసిపాప గుండెకు వైద్యులు విజయవంతంగా ఆపరేషన్ చేసి కొత్త జీవితాన్ని అందించగా, ఆ చిన్నారి కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి సుభాష్ మానవతా చొరవకు రాష్ట్ర ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే కదా నిజమైన మానవత్వం అని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

## దాతల సహకారంతో
## అయ్యప్ప సన్నిధిలో పేదలకు అన్నదానం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 07:** నియోజకవర్గ కేంద్రం అనపర్తి కెనాల్ రోడ్డు లో గల అయ్యప్పస్వామి ఆలయంలో ప్రతి బుధవారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆలయ కమిటీ తేతల త్రినాథ్ రెడ్డి, సబ్బెళ్ళ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సత్తి రామకృష్ణారెడ్డి(నామాల కుట్టయ్య) గంగాభవాని మనుమడు చిరంజీవి రామకృష్ణారెడ్డి, కీర్తి శేషులు సత్తి వీర్రెడ్డి భార్య మంగయ్యమ్మ కుమారుడు కీర్తి శేషులు సత్తి జ్ఞాపకార్థం భార్య ధనలక్ష్మి, కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్తి వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణం కోసం జెన్- జీ తమ సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి: డా. గురజాడ






**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ అక్టోబర్ 7** జెన్-జీ యువతలో అపారమైన సామర్థ్యం, సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉన్నాయని, వాటిని ఉత్పాదకమైన, సమాజానికి ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాల వైపు మళ్లించాలని ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ సహాయ ఆచార్యులు, సమన్వయకర్త డా. గరికిపాటి గురజాడ అన్నారు. యువత తమ పౌర బాధ్యతలను గుర్తించి, దేశ ప్రగతి కోసం తమ జ్ఞానం, నైపుణ్యాలు, శక్తిని నిర్మాణాత్మకంగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జాతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ నిట్ వరంగల్ విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి "దేశ నిర్మాణంలో జెన్-జీ పాత్ర" అనే అంశంపై ఆయన ఈ ఉపన్యాసం అందించారు. ఎన్ఐటీ వరంగల్‌లోని అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్ లో జరిగిన ఈ ఉపన్యాసంలో దేశ అభివృద్ధి, నిర్మాణంలో జెన్-జీ యువత పోషించాల్సిన పాత్ర, బాధ్యతలను గురించి డా. గురజాడ వివరించారు. మొబైల్ ఫోన్లు, డిజిటల్ వేదికలపై పెరుగుతున్న ఆధారపడటాన్ని ప్రస్తావిస్తూ, అతిగా, ఉత్పాదకత లేని రీతిలో స్క్రీన్ సమయాన్ని వినియోగించడం వల్ల విలువైన సమయం వృథా కావడంతో పాటు ఉత్పాదకతపై ప్రతికూల ప్రభావం పడుతుందని డా. గురజాడ పేర్కొన్నారు. సాంకేతికతను వివేకంతో, సమతుల్యంగా వినియోగిస్తూ, డిజిటల్ సాధనాలను విద్య, సృజనాత్మకత, ఆవిష్కరణ, వ్యక్తిగత అభివృద్ధికి ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. దేశ నిర్మాణం సమష్టి బాధ్యత అని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువతకు కీలక పాత్ర ఉందని డా. గురజాడ పేర్కొన్నారు. జెన్-జీ తమ సామర్థ్యాన్ని లక్ష్యపూర్వక కార్యాచరణగా మలచుకుని, భారతదేశ సామాజిక, మేధో, ఆర్థిక అభివృద్ధికి అర్థవంతమైన సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉపన్యాసం ద్వారా విద్యార్థులు తమ వ్యక్తిగత బాధ్యతలు, సాంకేతికతను ఉత్పాదకంగా వినియోగించుకోవాల్సిన అవసరం, దేశ నిర్మాణంలో తమ పాత్ర వంటి అంశాలపై ఆలోచించే అవకాశం లభించింది. ఎన్ఐటీ వరంగల్‌లో ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తూ, సమకాలీన ప్రాధాన్యత కలిగిన అంశాలపై యువతతో చర్చిస్తూ, దేశ నిర్మాణంలో జెన్-జీ పోషించాల్సిన నిర్మాణాత్మక పాత్ర, సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించాల్సిన అవసరాన్ని వివరించిన డా. గురజాడను ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనంతపురము అభినందించింది.

## సిద్ధరాంపురం గ్రామానికి శాశ్వత తాగునీటి పరిష్కారం

**చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ....**





**అంకుశం న్యూస్, బుక్కరాయసముద్రం, అక్టోబర్ : 7** సిద్ధరాంపురం గ్రామంలో తాగునీటి సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థానిక ప్రజలతో మాట్లాడి, గ్రామంలోని ప్రతి వీధిలో నీటి సరఫరా పరిస్థితిని అడిగి తెలుసుకుని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులతో చర్చించారూ. గ్రామంలో నీటి లభ్యత ఉన్నప్పటికీ, కొంతమంది అనధికారికంగా మోటార్లు ఏర్పాటు చేసుకోవడం వల్ల కొన్ని ప్రాంతాలకు సక్రమంగా నీరు అందడం లేదని ప్రజలు నా దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అనధికారిక మోటార్లను గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారూ. సిద్ధరాంపురం గ్రామానికి శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం బుక్కరాయసముద్రం చెరువు నుంచి పైపులైన్ ఏర్పాటు చేసి, మోటారు బిగించే పనులను ఇప్పటికే రూ.17 లక్షలతో పూర్తి చేశాం. దీంతో గ్రామానికి తాగునీటి సరఫరా మరింత మెరుగుపడేలా చర్యలు చేపట్టాం. అదేవిధంగా దండువారిపల్లి, ఏడవలపర్తి, పి.కొత్తపల్లి, పసలూరు గ్రామాలకు శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం రూ.18 లక్షలతో చేపట్టిన పనులను కూడా పూర్తి చేశాం. ప్రజలకు తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటం నా ప్రధాన లక్ష్యం. సమస్యలను ప్రజల వద్దకే వెళ్లి తెలుసుకుని, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రావణశ్రీ హామీ ఇచ్చారు.

## హనుమంతురెడ్డి ని పరామర్శించిన కేతిరెడ్డి పెద్దారెడ్డి



**అంకుశం న్యూస్ బత్తలపల్లి అక్టోబర్ 7** ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండల వైసీపీ సీనియర్ నాయకుడు హనుమంత రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ పోట్ల మర్రి గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిన వెంటనే తాడిపత్రి మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం హనుమంతురెడ్డి ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జయరామిరెడ్డి, ఉపాధ్యక్షుడు బాల్య పెద్దయ్య, వైసిపి నాయకుడు గుగ్గిళ్ళ రాశీభూపాలు రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.